కూరగాయల ధరలు

సనత్‌నగర్: ఎర్రగడ్డ రైతుబజార్‌లో (కిలో.. రూపాయల్లో..) టమాటా.23, నల్లవంకాయ 28, పొడుగు వంకాయ 28, బెండకాయ 35, పచ్చిమిర్చి 35, బజ్జీమిర్చి 40, క్యాప్సికమ్ 50, పచ్చకాకర 32, పందిరి బీర 45, క్యాబేజీ 23, క్యారెట్ 40, దొండ 35, గుండుబీన్స్ 65, గింజ చిక్కుడు 55, గోకరకాయ 50, కీర 23, దోసకాయ 18, బీట్‌రూట్ 28, ఉల్లిగడ్డ 18, ఆలుగడ్డ 23, చామగడ్డ 21, మొరంగడ్డ 40, కందగడ్డ 45, సొరకాయ 15, పొట్లకాయ 18, అరటికాయ 11, మునగకాయ 6–7, ముల్లంగి 5–6. ఈ ధరలు బుధవారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

మహిళలకు ఉచిత ఆరోగ్య శిబిరం


మహిళలకు మందులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ సామల హేమ

సికింద్రాబాద్: సికింద్రాబాద్ ప్రాంత మహిళల సంక్షేమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధ్వర్యంలో సోమవారం సీతాఫల్‌మండి మల్టీపర్పస్ కమ్యూనిటీహాలులో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. మహిళలకు సంబంధించిన అన్ని రకాల రుగ్మతలకు సంబందించిన వైద్య నిపుణులు చికిత్సలు అందించి మందులు పంపిణీ చేశారు. సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యనిపుణులు సౌజన్య, లోచన, ఇతిషా, నవ్యశ్రీ తదితరులు వైద్య సేవలు అందించారు.

ఓయూలో కాంట్రాక్టు ఉద్యోగుల మానవ హారం


ఆర్ట్స్ కళాశాల ఎదుట మానవ హారంలో కాంట్రాక్టు ఉద్యోగులు

లాలాపేట: ఉస్మానియా యూనివర్సిటీ నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగులు సోమవారం ఆర్ట్స్ కాలేజీ ముందు మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా అతి తక్కువ వేతనాలతో పని చేస్తూ శ్రమ దోపిడీకి గురవుతున్నామనీ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఓయూ పాలనా భవనం ఎదుట మహా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యచందర్, ప్రధాన కార్యదర్శి చేర్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



రాంగోపాల్‌పేట్: జటధారా ఎడ్యుకేషనల్ టెక్నాలజీ సంస్థ ఆద్వర్యంలో సోమవారం సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన 50 మంది ఉపాధ్యాయులను ఎయిర్ కమాండర్ అనిష్ ఆంథోనీ సత్కరించి పురస్కారాలు అందించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ మహేష్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ లేబర్ కార్డులు ఇవ్వాలి



సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న సీఐటీయూ నాయకులు

అడ్డగుట్ట: సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు)మహా సభలను పురస్కరించుకుని అడ్డగుట్టలోని సీపీఎం కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీఐటీయూ నగర నాయకులు దశరథ హాజరై మాట్లాడారు. అర్హులైన వారందరికీ లేబర్ కార్డులు ఇవ్వాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డు ఉన్న కార్మికులకు ప్రమాదం జరిగిన వెంటనే ప్రభుత్వం అదుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులందరికి కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలన్నారు. అనంతరం సికింద్రాబాద్ సిఐటియు జోన్ కమీటిని ఎన్నుకున్నారు.


హనుమాన్ ఆలయంలో..


కనకదుర్గ ఆలయంలో..


మోండా కుమ్మరిగూడలో..


బల్కంపేటలో..


సరస్వతీదేవి అలంకారంలో ఉజ్జయినీ మహంకాళి అమ్మవారు...


సరస్వతీదేవిగా బేగంపేట శ్రీకట్టమైసమ్మ అమ్మవారు...

సరస్వతీ నమస్తుభ్యం


సనత్‌నగర్ హనుమాన్ దేవాలయంలో..

సనత్‌నగర్: మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ నియోజకవర్గ పరిధిలోని బన్సీలాల్‌పేట, రాంగోపాల్‌పేట, అమీర్‌పేట, సనత్‌నగర్ డివిజన్‌లలోని వివిధ దుర్గామాత మండపాలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. మరోవైపు మూలా నక్షత్రం పురస్కరించుకుని అమ్మవారు సోమవారం సరస్వతీ అలంకారంలో దర్శనమిచ్చారు. సనత్‌నగర్ హనుమాన్ దేవస్థానం ప్రాంగణంలోని సరస్వతీ అమ్మవారి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు జరిగాయి. తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి వచ్చి అక్షరాభ్యాస పూజలు జరిపించారు.

రాంగోపాల్‌పేట్: సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారు సోమవారం సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. సరస్వతిదేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని భక్తులు కుటుంబ సభ్యులు, చిన్నారులతో కలసి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దంపతులతో పాటు స్థానిక కార్పొరేటర్ చీర సుచిత్ర, బీజేపీ జిల్లా అధ్యక్షులు భరత్‌గౌడ్, నాయకులు శ్రీకాంత్ తదితరులు కూడా ఆయనతో పాటు ఉన్నారు.

రాంగోపాల్‌పేట్: మోండా కుమ్మరిగూడలోని రాజరాజేశ్వరిదేవి అమ్మవారు సరస్వతిదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. సరస్వతి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారి వద్ద చిన్నారులకు సరస్వతి పూజలు చేయించారు.


ఎల్లమ్మను దర్శించుకున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి


అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే తలసాని


సనత్‌నగర్ హనుమాన్ దేవాలయంలో..


జయనగర్ కాలనీలో..


సనత్‌నగర్ సుభాష్‌నగర్‌లో ..


బేగంపేట ప్రకాష్‌నగర్‌లో బేగంపేట ఇన్‌స్పెక్టర్ సైదులు తదితరులు


తార్నాక చింతల్‌లో అన్నదానం


సవరాలబస్తీ జై భజ్‌రంగ్ అసోషియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం


అమ్మవారిని దర్శించుకున్న వెల్లాల రామ్మోహన్..

సింహవాహనంపై శ్రీనివాసుడు



చిలకలగూడ : సీతాఫల్‌మండి శ్రీనివాసనగర్‌లోని శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి సోమవారం సింహవాహన అలంకరణలోభక్తులకు దర్శనమిచ్చారు. అలయ 48వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా పద్మావతి, గోదా సమేత ప్రసన్న వెంకన్నస్వామి ఉత్సవ మూర్తులకు పట్టువస్త్రాలతో అలంకరించి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం గజవాహనంపై స్వామివారిని ఊరేగిస్తారని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేపట్టామని ఆలయ ఈఓ రాజేష్ కుమార్, ధర్మకర్తల మండలి ఛైర్మన్ బసవరాజుశ్రీనివాస్, వైస్ ఛైర్మన్ వేణు గోపాలరావులు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంగీత విభావరి కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఆలయ కమిటీ ప్రతినిధులు బాలభాస్కర్, లక్ష్మీనారాయణ, ఆత్మరామ సూర్య సుబ్రహ్మణ్యం, శివశంకరన్, నారాయణన్, సుజయ్‌ప్రకాశ్, షన్ముకరెడ్డి, భక్తులు, ఆధ్యాత్మికవేత్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకలపై ఎమ్మెల్యే సమీక్ష

బన్సీలాల్‌పేట్: బతుకమ్మ వేడులకు సర్వం సిద్ధం చేసినట్లు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం అధికారులతో కలిసి నెక్లెస్ రోడ్డులోని బతుకమ్మ ఘాట్‌ను పరిశీలించారు. ఈ నెల 30న జరిగే సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను సమీక్షించారు. ప్రతి సంవత్సరం సద్దుల బతుకమ్మ సందర్భంగా వేలాది మంది మహిళలు కర్బలామైదాన్‌కు చేరుకుంటారన్నారు. మంగళవారం సాయంత్రం 6గంటల నుంచి ఈ ప్రాంతం మహిళలతో కోలాహలంగా ఉంటుందన్నారు. బతుకమ్మ పూర్తయ్యే వరకు ఈ మార్గంలో ట్రాఫిక్‌ను మళ్లించాలని ట్రాఫిక్ పోలీసులను సూచించారు. డిప్యూటీ కమీషనర్ దాకు నాయక్, ఈఈ సుబ్రహ్మణ్యం, జల మండలి జీఎం వినోద్, ఆర్ అండ్ బీ ఈఈ మోహన్ తదితరులు పాల్గొన్నారు.


నెక్లెస్ రోడ్డు హుస్సేన్‌సాగర్ బతుకమ్మ ఘాట్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తలసాని

‘ఏడాదిలో ఇళ్లు పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే’

రాంగోపాల్‌పేట్: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రసూల్‌పూర నారాయణ జోపిడి సంఘంలో డబుల్ బెడ్‌రూమ్‌ల పనులు ఏడాది కాలంలో పూర్తి చేసి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు దక్కుతుందని కంటోన్మెంట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. సోమవారం కార్ఖానాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ఎంఏ జమీల్ ఇతర నాయకులు సయ్యద్ సిరాజ్, సదానంద్, వినోద్, వివేక్ చింటు, అబ్దుల్ రియాజ్, మురళి, మహేష్‌యాదవ్, వినోద్, అష్రాఫ్‌ఖాన్, దావూద్ తదితరులతో కలిసి మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో పనులు ప్రారంభించి కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించకపోతే ఆయన పారిపోయాడని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఎన్నికల తర్వాత ఏడాది లోపు ~ బుల్ బెడ్‌రూమ్‌ల పనులు మొదలు పెట్టి, నిర్మించి పేదలకు అందించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ నాయకులు అవాకులు చెవాకులు మాట్లాడితే గతంలో వారు డబుల్ బెడ్‌రూమ్‌లలో చేసిన అవినీతి బయట పెట్టాల్సి వస్తుందన్నారు.



జమ్మి చెట్టును కాపాడుకోవాలి

పంజగుట్ట: ఊరి ఊరికో జమ్మిచెట్టు .. గుడి గుడికో జమ్మి చెట్టు కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రెస్‌క్లబ్‌లో జమ్మి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేణుగోపాల నాయుడు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర వృక్షం జమ్మిని ప్రతీ ఊరు, ప్రతీ గుడిలో నెలకొల్పేందుకు గ్రీన్ ఇండియా చాలెంజ్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. వేద కాలంగా అత్యంత ప్రతిష్ట కలిగిన చెట్టుగా, భక్తి పూర్వకంగా అందరూ పూజించుకునే చెట్టుగా జమ్మిచెట్టును తెలంగాణ రాష్ట్ర వృక్షంగా గుర్తించారని, అనేక కారణాలతో అంతరించిపోతున్న ఈ చెట్టును కాపాడుకునేందుకు ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, బాపూరావు, గర్రెపల్లి సతీష్, రాజు యాదవ్ పాల్గొన్నారు.


జమ్మి మొక్క నాటుతున్న క్లబ్ సభ్యులు

బీఆర్ఎస్ నేతకు ఎమ్మెల్యే పరామర్శ

బన్సీలాల్‌పేట్: బన్సీలాల్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్‌ను సోమవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడ్డ జ్ఞానేశ్వర్‌ను ఎమ్మెల్యే పరామర్శించి యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు. తాను అన్ని విధాలా అండగా ఉంటానని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ భరోసా ఇచ్చారు.

వైభవంగా తిరుకల్యాణ మహోత్సవం



వెంకటేశ్వరకాలనీ: శ్రీనగర్ కాలనీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి నవాహ్నిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. వేడుకల్లో భాగంగా ఉదయం స్వామివారి తిరుకల్యాణ వేడుక అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన స్వామివారి గరుడ వాహన సేవలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ అర్జున్ యాదవ్, ఈవో శ్రీనివాస శర్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంఆర్ ప్రకాష్ మృతి


ఎంఆర్ ప్రకాష్ (ఫైల్)

పద్మారావునగర్: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంఆర్ ప్రకాష్(70) మరణించారు. గత కొంత కాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం సాయంత్రం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కన్నుమూశారు. పీసీసీ మాజీ ఉపాధ్యక్షులు పిట్ల క్రిష్ణ అనుచరుడైన ఎంఆర్ ప్రకాష్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేశారు. పద్మారావునగర్‌లోని సుప్రసిద్ధమైన పాల్‌బాల్ హనుమాన్ దేవాలయం ఛైర్మెన్‌గా కూడా పని చేశారు. ప్రకాష్ మరణం ఐడిహెచ్ కాలనీ పరిసర ప్రాంతాల్లో తీవ్ర విషాదం నింపింది. మంగళవారం ఎంఆర్ ప్రకాష్ పార్థీవదేహాన్ని పార్టీ, ప్రజల సందర్శనార్థం ఉంచి అనంతరం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబీకులు చెప్పారు.

చిత్రలేఖన పోటీ, సీపీఆర్‌పై శిక్షణ

బంజారాహిల్స్: ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా అపోలో హాస్పిటల్స్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు, సీపీఆర్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి మాట్లాడుతూ.. యువతలో గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని చిన్న వయస్సులోనే అవగాహన కల్పించడం అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ నేర్పడం సమాజానికి మేలు కలిగిస్తుందన్నారు. అపోలో హాస్పిటల్స్ తెలంగాణ రీజియన్ సీఈఓ తేజస్విరావు వీరపల్లి మాట్లాడుతూ.. చికిత్స మాత్రమే కాకుండా నివారణ, అవగాహన, ప్రాణ రక్షణ నైపుణ్యాలపై కూడా అపోలో కట్టుబడి ఉందన్నారు.

ఆధ్యాత్మికతతో అన్నీ శుభాలే: మల్లారెడ్డి

కంటోన్మెంట్: ఆధ్యాత్మికత వల్ల అన్నీ శుభాలే కలుగుతాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. దేవీ నవరాత్రులను పురస్కరించుకుని బోయిన్‌పల్లి చౌరస్తాలో బీఆర్ఎస్ నేత ఆర్. టింకూ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. బోయిన్‌పల్లిలోని కంటోన్మెంట్ ప్లేగ్రౌండ్ ఆవరణలో ఈ సారి దసరా వేడుకలు మరింత శోభాయమానంగా నిర్వహిస్తామన్నారు. మండపం ఆవరణలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు.

చిన్నారులకు బుక్స్ పంపిణీ

దేవీ శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ బోయిన్‌పల్లి పరిధిలోని పలు మండపాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భముగా సిద్ధిదాత్రి ఆలయంలో చిన్నారులకు బుక్స్ పంపిణిజేశారు. కార్యక్రమం లో ప్రభుకుమార్ గౌడ్, రామరావు, శ్రీకాంత్, శశి, సాయిబాబా యాదవ్, కరణ్ సింగ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.


బోయిన్‌పల్లిలో దుర్గాదేవిని దర్శించుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి


బోయిన్‌పల్లిలో అమ్మవారిని దర్శించుకున్న జంపన ప్రతాప్

సందడిగా ‘సద్దుల బతుకమ్మ’


లాలాపేట సత్యనగర్‌లో..


సత్యానగర్‌లో..

లాలాపేట: తార్నాక మున్సిపల్ డివిజన్ వ్యాప్తంగా సోమవారం రాత్రి సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. తార్నాక, లాలాపేట, శాంతినగర్, మాణికేశ్వర్‌నగర్, రవీంద్రనగర్ తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మహిళలు తీరొక్క పూలతో వివిధ రూపాల్లో బతుకమ్మలను తయారు చేశారు. రామ రామ రామ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ ఆడుతూ సందడి చేశారు.

- తార్నాక నాగార్జున నగర్ కమ్యూనిటీ హాల్లో జరిగిన వేడుకల్లో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతశోభన్‌రెడ్డి పాల్గొన్నారు. స్థానిక మహిలతో కొంత సేపు డిప్యూటీ మేయర్ ఆడి పాడారు.

సనత్‌నగర్: సద్దుల బతుకమ్మ వేడుకలు అంబరాన్ని తాకాయి. ప్రకృతికి ప్రతీకగా నిలిచే పూల పండుగ బతుకమ్మ ఆటపాటలతో నగరం హోరెత్తింది. వీధులు రంగురంగుల పూలతో శోభిల్లాయి. జెక్‌కాలనీ ఫెడరేషన్ సహకారంతో కాలనీ బతుకమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. ఆఖరు రోజు కాలనీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బతుకమ్మ చౌరస్తాలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలు వైభవంగా జరిగాయి. కార్యక్రమంలో కాలనీ ఫెడరేషన్ అధ్యక్షుడు మల్లు ప్రసాద్, ప్రతినిధులు అనంతరెడ్డి, సుబ్బరాజు, విశ్వనాథరాజు, శివారెడ్డి, బిల్డర్ రాజా, వెంకట్ సోమ, మల్లారెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


బతుకమ్మతో డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి


శాంతినగర్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..


జక్ కాలనీ బతుకమ్మ వేడుకల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సతీమణి నందిని